ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, సదాశివనగర్ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి






## ఆడపిల్ల పెదవి మీద దరహాసం

# మెరిసేది ఎప్పుడో..?

- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం
-సాధికారత దిశలో మహిళలు..!
- మార్చ్ 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం
-ప్రజా జ్యోతి దినపత్రిక ప్రత్యేక కథనం

**రామారెడ్డి మార్చ్ 07 (ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ మార్చి 08 నిజానికి ఇది శ్రామిక వనితలకు సంబంధించింది. శారీరకంగా, మానసికంగా ఏదైనా శ్రమే. ఆ రీత్యా చూసినప్పుడు దీనికి శతాధిక సంవత్సరాల ఘన చరిత్ర ఉంది. మహిళకైనా పురుషులకైనా చైతన్య దృక్పథం హక్కుల అవగాహన ప్రధానం. ఈ రెండు ఉన్నప్పుడే ఇంటా బయట గెలుపు సాధ్యం అవుతుంది. తాను జాగృతమై తోటి వారిని చైతన్యపరిచినప్పుడే ముందడుగు. ఎదుటి వ్యక్తి హక్కులకు భంగం కలిగించకుండా తన హక్కుల్ని తాను కోల్పోకుండా మెలిగినప్పుడే పురోగతి. వీటిని సమన్వయం చేసుకోవడంలోనే మహిళా శక్తి దాగుంది. రాజకీయ, స్వతంత్ర, ఆర్థిక సమానత, నిస్వార్థ ప్రభుత, జాతీయత ఉంటేనే దేశం రాణిస్తుంది.



## యూరియా కోసం

# అన్నదాత ఆవేదన

- జిల్లా కేంద్రంలో లో స్టాక్
- సుమారు 800 బ్యాగులు మాత్రమే స్టాక్
- రైతు కంట కన్నీరు
- ఆరుకాలం చేసింది వ్యర్థమేనా...?
- ఆన్లైన్ విధానంలో కూడా కొరత



## పరీక్షలు ప్రశాంతంగా

# రాయాలి

జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను సందర్శించిన కలెక్టర్



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 07. (ప్రజాజ్యోతి)** శనివారం జిల్లా కలేక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల చిన్న మల్లారెడ్డి మండలం కామారెడ్డి నీ సందర్శించడం జరిగింది మొదట మధ్యాహ్న భోజనము తయారు చేసే వంటగదిని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వారు ఎలాంటి టెన్షన్ లేకుండా భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మంచిగా చదవాలని వారు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని ప్రోత్సహించారు అలాగే పాఠశాలలో గల కంప్యూటర్ లాబ్ ను పరిశీలించి

# ఆడపిల్ల పెదవి మీద దరహాసం మెరిసేది ఎప్పుడో..?

లేకుంటే దుర్భలమై క్షీణిస్తుంది. ఇప్పటికిప్పుడు మనకు కావాల్సింది, మనమంతా కోరుకో వలసింది ఇంకా చర్చల్ని కాదు. ఇంకా ఎంతో ఆచరణని మాటల మూటలు కట్టిపెట్టి చేతలు మొదలు పెడితేనే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సార్ధకత.

కెప్టెన్ లక్ష్మీ సెహగల్ తో మొదలైన...!

వనితల జాగృతికి భారత్ లో మూల కేంద్రం గుజరాత్. అక్కడే కెప్టెన్ లక్ష్మీ సెహగల్ మరికొందరు నేతలుగా శ్రామిక సంఘం మొదలైంది. అటు తర్వాత పని పరిస్థితులు ఎప్పటికప్పుడు మరింతగా మెరుగవుతూ వచ్చాయి. అంతకుముందు ఎప్పుడో రష్యన్ శ్రామిక మహిళల ఆందోళన రాజ్యాధికారాన్ని ఓడించింది. తదుపరి ప్రభుత్వం ఓటు హక్కును అనుమతించింది. మహిళలు పోరు పతాక చేపట్టిన తేదీ అలనాటి గణన ప్రకారం మార్చి 8 కాబట్టే అది అంతర్జాతీయత మహిళ దినోత్సవం గా సంతరించుకుంది. అప్పటి నుంచి మన దేశంలోనూ నిర్వహణ జరుగుతున్నది. గత పాతికేళ్ళను తెరచి చూస్తే ఏటా ఒక ప్రచారంశాన్ని ఐక్యరాజ్యసమితి ప్రకటిస్తూ వస్తుంది. ప్రస్తుత అంశం లింగ సమానత్వం పాశ్చ వైద్యంలో సుశిక్షణ అందుకున్న తొలి భారతీయ వనితారత్నం ఆనంది భాయ్ అమెరికాకు మొదటగా ప్రయాణం చేసిన మహిళా మని తానే. మొట్టమొదటి ఆటో రిక్షా సారథిగా పేరొందిన మరొక భారతీయురాలు షీలా. అంగవైకల్యం ఉన్నప్పటికీ ఆత్మవిశ్వాసంతో ప్రథమంగా అత్యున్నత ఎవరెస్టు శిఖరాన్ని ఆలోచించిన పర్వతారోహకురాలు అరుణిమ. మౌడలింగ్ రంగానికి తలమానికంగా నిలిచారు రీటా. భారత ఆసియా క్రీడాకారిణిగాను చరిత్ర సృష్టించారు ఆర్తి. టెస్ట్ క్రికెట్లో తొలిసారి డబుల్ సంచరి చేసిన క్రీడా రమణి క్రికెటర్ మిథాలీ రాజ్. మొదటగా అంతరిక్షానికి చేరుకున్న భారతీయ సాహసి కల్పనా చావ్లా. తొలి మహిళ పోలీస్ అధికారినిగా రికార్డు నెలకొల్పిన కిరణ్ బేడీ. భారత వైమానిక దళానికి వన్నెతెచ్చిన పడతి అంజలి. వీరందరి స్ఫూర్తి నేపథ్యం మహిళా దినోత్సవానికి మరింత శోభనిచ్చింది,ఇస్తోంది.

బాధ్యత మనందరిదీ..!

వనిత అనే పదం వయో విభాగానికి మితం కాదు. బాలిక, యువతి, మహిళా, వృద్ధురాలు అందరూ ఆ కోవవారే. ఇంట్లోని ఆడవారిని గమనించి, గుర్తించి, ఆదరించి, గౌరవించడం తెలిస్తే బయట కూడా అదే విధమైన ప్రవర్తన ఉంటుంది. బాధ్యతల నుంచి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, అధికార, అనధికారులు ఎవరూ తప్పించుకోలేరు. ఒక స్త్రీమూర్తి పట్ల ఏదైనా ప్రచారం జరిగిందంటే స్పందన అత్యంత తీవ్రంగా ఉండి తీరాల్సిందే. ఇలా జరుగుతుందని తెలియదు, మేం అనుకోలేదు అని అన్న వాల్లుంటే సరిపోదు. మాకు తెలిసినంతవరకు బాగానే ఉండేవాడు ఎందుకో ఇప్పుడిలా అని నిందితుడి బంధువులు, స్నేహితులు సన్నాయి నొక్కులు నొక్కితే కుదరదు. మాకు చాలా బాధగా ఉందని ప్రజాప్రతినిధులు, సంతాప సానుభూతులు తెలిపినంత మాత్రాన ఏది ఒరిగి పడదు. సామాజిక బహిష్కరణ, చట్టపరమైన కఠిన శిక్ష మహిళలను నేరగాళ్ళ నించి పరిరక్షిస్తాయి. ప్రసార సమాచార సాధనాలు పడికట్టు పదాలను వదులుకోవాలి. అభల నిర్భాగ్యురాలు పాపం ఆడపిల్ల వంటి ఊకదంపుడు ప్రయోగాలు ఎంత త్వరగా మానితే అంత మంచిది.

స్త్రీ పూజింపబడిన చోటే మానవజాతి మనుగడ..!

యత్ర నార్యాస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత" అని ఆర్యోక్తి. దీనికి అర్థం ఎక్కడ స్త్రీలు పూజలు అందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని. కానీ దేవతగా కొలవాల్సిన స్త్రీ మూర్తి పైన అత్యాచార సంస్కృతి నేటి పరిస్థితుల్లో ఆందోళన కలిగిస్తుంది. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం. విద్యా, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారు. తాము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు దీటుగా విజయాలు సాధిస్తున్నారు. కవి చెప్పినట్టుగా ప్రతి మగాడి విజయంలో స్త్రీ పాత్ర లేనిదే అతనికి మనుగడలేదు.

ఆకాశంలో సగం ఆచరిస్తే సరి..!

సాధికారత గురించి మాట్లాదాని వారు లేరు. మహిళలు మీకు జోహార్లు అంటూ ఏటేటా కవితలల్లే వారికి కొదవలేదు. ఆకాశం అవకాశం నినాదాలు జోరు సరే సరి. టన్నులకొద్ది పద జ్ఞానం కన్నా ఎంతో కొంతైనా ఆచరించి చూపడం మిన్న. అది సహకారమైనప్పుడే ఆడపిల్ల పెదవి మీద దరహాసం మెరుస్తుంది. అంతేగాని ఇంటా బయట మాటలు చేతలు ఆమె కన్నీటికి కారణమైతే జాతికి నిష్కృతి ఉండదు. ప్రాంతీయం నుంచి అంతర్జాతీయ దాకా ఇంతే.

స్త్రీ జాతికి స్వేచ్ఛ స్వాతంత్రం వచ్చిందా..?

ఆకాశంలో, అవకాశాల్లో సగం అన్నది నినాదంగా మిగలాల్సిందేనా? ఇది చెవికి ఇంపు కలిగించడమే తప్ప నేత్రానందం ప్రసాదించే అవకాశం లేదా? జనాభా లెక్కల ప్రకారం పురుషులతో పోలిస్తే మహిళల సంఖ్య తక్కువ అన్నది ప్రపంచ స్థితి.స్త్రీలు ప్రవేశించని రంగం లేదని నిపుణత కనబరచిన పనిలేదని పదేపదే చెప్పడం సరే. వారు నిలబడగలిగేలా చేస్తున్నామా? ఆత్మవిశ్వాసం కోల్పోకుండా చూస్తున్నామా? అన్నదే మనదేశంలో నాటికి నేటికీ ప్రశ్న. స్త్రీలు అంటే అప్పటికి ఇప్పటికీ చిన్నచూపే. విధి నిర్వహణ ప్రదేశాల్లో రక్షణ అంతంత మాత్రమే. శ్రమకు సరిపడా ప్రతిఫలం లభిస్తుందా అన్నది ఈనాటికి సందేహాస్పదము. కాకుంటే గతంలో కంటే వర్తమానంలో ప్రశ్నించేతత్వం పెరిగింది. నిలదీసి నిగ్గదీసి నిలువునా కడిగిపారేసే ధీరత అలవాటుగా మారింది. ఆడవారిని కించపరిచే దుష్టశక్తుల పనిపట్టే తెగువ విస్తృతమవుతోంది. వీటన్నింటితో పాటు స్త్రీల పట్ల ఆలోచన ధోరణి ఇంకా మార్చుకోవలసిన అగత్యమైతే సమాజానికి చాలా ఉంది.

## యూరియా కోసం అన్నదాత ఆవేదన

రామారెడ్డి మార్చ్ 07 (ప్రజా జ్యోతి)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫెర్టిలైజర్ ఆప్ ద్వారా యూరియా పంపిణీ చేయాలన్న ఉద్దేశంలో ప్రవేశపెట్టిన పథకం నీరు కారుస్తోందా..? గత ప్రభుత్వంలో యూరియా విచ్చలవిడిగా రైతులకు అందుబాటులో అవసరం మైన మేరకు పంపిణీ జరిగింది. ప్రజాపాలన ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధిష్టానం లోకి వచ్చిన నుండి యూరియా ను తగ్గించాలి నానో యూరియా వాడకం పెంచాలి అనే దృక్పథంతో రైతులకు వెసులుబాటుగా యూరియా యాప్ ను ప్రవేశ పెట్టడం జరిగింది. ఇందులో రైతులు అంతగా చదువుకున్న వారు ఉండరు ఈ యొక్క టెక్నాలజీ డిజిటల్ యుగం కావున రైతులు ఆదమరిస్తే అంతే అని ఆలోచనలో ఆగమవుతున్నారు. యూరియా బుకింగ్ పై ఒక్కసారి యాప్ లో రాంగ్ బటన్ నొక్కితే ఆ భూమి యజమానీ కి సంబంధించి యూరియా ఈ తప్ప యూరియా రానట్లే, ఈ యొక్క ప్రస్తుత తరుణంలో వారి పంట చిరు పొట్ట దశలో వచ్చిన కారణంగా రైతులు యూరియా కోసం వేయికళ్లతో వేచి చూస్తున్నారు. యూరియా లేక అవస్థలు పడుతున్నారు. రైతాంగం ఇకనైనా అధికార యంత్రాంగం స్పందించి రైతులకు అనుగుణంగా వ్యవహరించాలని రైతులు కోరుతున్నారు. యూరియాను తినలేము అది ధాన్యం కాదు అదేవిధంగా సంపాదన కాదు.. ఇలాంటి సందర్భంలో యూరియాలో రైతులకు ఈ దప పంపిణీ చేసినట్లయితే పంటలు పండే అవకాశం లేక పోలేదు అని రైతంగం ఆందోళన చెందుతుంది. ముఖ్యంగా ఈ యొక్క ఆన్లైన్ బుకింగ్ విధానం తీసివేయాలని చాలామంది కోరుతున్నారు. అంతేగాక ఎలాంటి లావాపేక్ష లేని యూరియా అమ్మితే లాభం లేదు, ప్రైవేటు ఫెర్టిలైజర్ షాప్ లో వారు కూడా స్టాక్ తీసుకోవడం లేదు. కేవలం పిఎసిఎస్ సొసైటీ వారు గ్రోమోర్ యాజమాన్యం మాత్రమే యూరియా సప్లై చేస్తున్నారు. అదేవిధంగా మిగతా ఫెర్టిలైజర్ షాప్ లో యాజమాన్యాలు యూరియాను ఎందుకు స్టాక్ చేయడం లేదు..? వీరిపై చర్యలు తీసుకోరా? లాభాపేక్ష లేకుండా రైతంగానికి సహకరిస్తున్న వారిని సైతం రైతులు గుర్తిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి యూరియా ను ఆన్లైన్ విధానం కాకుండా ఆఫ్ లైన్ విధానంలో అందించాలని కోరుతున్నారు.

## పరీక్షలు ప్రశాంతంగా రాయాలి

ఎనిమిదో తరగతి విద్యార్థులు కంప్యూటర్లో తయారుచేసిన పోస్టర్ ను పరిశీలించారు పాఠశాల పరిశుభ్రతను పరిశీలించి ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు అవసరమైన సౌకర్యాలను త్వరలో కల్పిస్తామని ఈ సందర్భంగా ఎలాంటి టెన్షన్ లేదా భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా ను ఉత్తీర్ణత లో టాప్ లో ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నలినీ దేవి,ఎంఈఓ ఎల్లయ్య , గ్రామ సర్పంచ్ కార్యవర్గము, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమాన్లు , ఎంపీడీవో, గ్రామ కార్యదర్శి, గ్రామ పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు , గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు మొదలగువారు పాల్గొన్నారు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ అరటి రఘు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్. 7**

ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రాయన్ పల్లి గ్రామపంచాయతీ లో ప్రణాళిక కార్యక్రమాల

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈరోజు ఇందల్వాయి మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రం చేయడం జరిగింది, అందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో పారిశుద్ధ్య కార్యక్రమం హెచ్ఎం శ్రీనివాస్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అరటి రఘు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో భాగంగా ప్రజల సంక్షేమం పర్యావరణ పరిరక్షణకు కోసం ఎనలేని కృషి చేసి ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం కృషి చేస్తుంది అన్నారు ,ఈ కార్యక్రమంలో చంద్రంపల్లి సర్పంచ్ అరటి రఘు , స్కూల్ టీచర్లు ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు కార్యదర్శి , అరుణ ఎంపీడబ్ల్యు వర్కర్స్ నరసవ భూమయ్య సాయిలు,వార్డ్ మెంబెర్ నాయకులు పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## మెండోరాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం నిర్వహణ



**మెండోరా: మార్చి /07 (ప్రజా జ్యోతి):**

మెండోరా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్, ఉప సర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్, గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజ్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 6 మొబైల్ ఫోన్లు రికవరీ

### యజమానులకు అప్పగించిన మోపాల్ పోలీసులు

నిజామాబాద్ రూరల్: మార్చి, 7 (ప్రజా జ్యోతి)

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి యజమానులకు తిరిగి అందజేసినట్లు మోపాల్ పోలీసులు తెలిపారు. శనివారం మోపాల్ పోలీస్ స్టేషన్లో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన ఆరు మొబైల్ ఫోన్లను సంబంధిత యజమానులను పిలిపించి వారికి అప్పగించారు.ఈ మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారు వెంటనే సీఈఐఆర్ పోర్టల్లో ఫిర్యాదు నమోదు చేస్తే వాటిని ట్రేస్ చేసి తిరిగి అందించే అవకాశం ఉంటుందని సూచించారు.

ఈ కేసులకు సంబంధించి మోపాల్ ఎస్ఐ జడ్. సుష్మిత అధునాతన టెక్నాలజీతో పట్టుకోవడం జరిగింది. పోలీస్ స్టేషన్ స్థాయి సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ డబ్ల్యూపీసీ--3072 సహకారంతో మొబైల్ ఫోన్లను గుర్తించి యజమానులకు అందజేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా బాధితులు తమ మొబైల్ ఫోన్లు తిరిగి లభించడంతో మోపాల్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కామారెడ్డి జిల్లాలో 'ఆపరేషన్ కవచ్' పంజా:

**- అంతర్రాష్ట్ర దొంగల ముఠాల గుట్టురట్టు**

**-నేరగాళ్ల గుండెల్లో 'ఆపరేషన్ కవచ్' వణుకు:**

**చాకచక్యంగా దొంగలను బంధించిన పోలీసులకు జిల్లా ఎస్పీ నగదు పురస్కారం!**

**- జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర**



కామారెడ్డి ప్రతినిధి మార్చి 07. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లాలో నేరాల నియంత్రణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, దిశానిర్దేశంలో అమలు చేస్తున్న 'ఆపరేషన్ కవచ్' క్షేత్రస్థాయిలో అద్భుత ఫలితాలను ఇస్తోంది. రాత్రిపూట గస్తీని ముమ్మరం చేస్తూ, అనుమానిత వాహనాల తనిఖీలను పకడ్బందీగా నిర్వహించడం వల్ల వరుస దొంగతనాలకు చెక్ పడటమే కాకుండా, అంతర్రాష్ట్ర ముఠాలు సైతం పోలీసులకు చిక్కుతున్నాయి. ఈ క్రమంలోనే రామారెడ్డి, బాన్సువాడ మరియు బిచ్కుంద ప్రాంతాల్లో జరిగిన మూడు వేర్వేరు దొంగతనాల కేసులను పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు.

రామారెడ్డి మండలం పోసానిపేటలో రైతు బండి పెంటయ్యకు చెందిన రూ. 5 లక్షల విలువైన మహీంద్రా ట్రాక్టర్‌ను దొంగిలించి బాన్సువాడ వైపు పారిపోతున్న ముఠాను గాంధారి పోలీసులు సమర్థవంతంగా అడ్డుకున్నారు.



ట్రాక్టర్ దొంగతనానికి గురైందన్న విషయం యజమానికి కూడా తెలియకముందే, పద్మజీవాడి ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న గాంధారి ఎస్సై బి. ఆంజనేయులు, కానిస్టేబుల్ వెంకట రాములు, హోంగార్డులు హరిలాల్, అహ్మద్ షరీఫ్, కె. రాములు నిందితులను గుర్తించి పట్టుకున్నారు. వారి నుంచి ట్రాక్టర్‌తో పాటు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

మరో ఘటనలో, బాన్సువాడ చైతన్య కాలనీలో అనుమానాస్పదంగా తిరుగుతున్న మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అంతర్రాష్ట్ర దొంగను పోలీసులు ప్రాణాలకు తెగించి పట్టుకున్నారు. సినిమా ఫీట్లను తలపిస్తూ గోడలు దూకి తప్పించుకోవాలని చూసిన నిందితుడిని కానిస్టేబుళ్లు డి. నవీన్, జి. సుదర్శన్ రావు, పవన్ వెంబడించి బంధించారు. అదేవిధంగా బిచ్కుందలో ఇంటి గేటు తాళం పగలగొట్టి బైక్ దొంగిలించి పారిపోతున్న మహారాష్ట్ర ముఠాను ఏఆర్ కానిస్టేబుళ్లు నర్సగౌండ, రామ్ చందు, ఉమాకాంత్, సచిన్ అత్యంత సాహసోపేతంగా పట్టుకున్నారు.

విధి నిర్వహణలో అసాధారణ సమయస్ఫూర్తిని, ధైర్యాన్ని ప్రదర్శించిన ఈ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ తన కార్యాలయానికి పిలిపించి ప్రత్యేకంగా అభినందించారు. వారికి నగదు పురస్కారాలను అందజేస్తూ, ఇలాంటి అంకితభావం తోటి సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జిల్లాలో నేరస్తులకు భయం, ప్రజలకు భరోసా కల్పించడమే తమ లక్ష్యమని, 'ఆపరేషన్ కవచ్' ద్వారా నిరంతరం నిఘా కొనసాగుతుందని ఈ సందర్భంగా ఎస్పి స్పష్టం చేశారు.

## తిప్పరం తాండ కోదండరామాలయ నిర్మాణానికి భక్తుల భారీ విరాళాలు



**గాంధారి, మార్చి 07 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం తిప్పారం తాండాలో నిర్మాణంలో కొనసాగుతున్న శ్రీ శ్రీ శ్రీ కోదండరామచంద్ర స్వామి ఆలయానికి పలువురు భక్తులు విరాళాలు అందజేశారు. ఆలయ నిర్మాణానికి బస్సి ప్రేమ్ సింగ్ నాయక్ పార్టీ తరఫున చద్మల్ తాండాకు చెందిన వారు రూ.1,11,111 విరాళం అందించారు.అలాగే చద్మల్ తాండాకు చెందిన బస్సి దేవి సింగ్ నాయక్ (సర్పంచ్) రూ.25,000 విరాళం అందజేశారు . వండ్రికల్ తాండాకు చెందిన బస్సి నారాయణ నాయక్ తరఫున రూ.11,111 విరాళం అందించారు. చద్మల్ తాండాకు చెందిన బస్సి రాతిరాం నాయక్ రూ.11,111 విరాళం అందజేశారు. తిప్పారం తాండాకు చెందిన మంజ సజన్ లాల్ రూ.5,100 విరాళం అందజేశారు .ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. శ్రీ శ్రీ శ్రీ కోదండరామచంద్ర స్వామి వారి కృపాకటాక్షాలు, శ్రీ చిన్నజీయర్ స్వామి వారి మంగళాశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తిప్పారం తాండా గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

## విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నుల పంపిణీ



**గాంధారి, మార్చి 07 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం చద్మల్ తాండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 36 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను ప్రత్యేక ఉపాధ్యాయుడు లబనా మంజ పెంటయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ చేతుల మీదుగా విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలో పదో తరగతి చదువుతున్న సుమారు 300 మంది విద్యార్థులకు కూడా ప్యాడ్లు, పెన్నులు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.జిల్లా లబానా అధ్యక్షుడు మంజ బంతిలాల్ నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రులకు సహాయపడుతూ చదువుకు సమయాన్ని కేటాయించి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలలో స్థిరపడినప్పుడు ఉపాధ్యాయులకు నిజమైన సంతృప్తి కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాలి సేవ్-నారాయణ, ఇంద్రజిత్, దర్బార్, పాల్గొన్నారు.

## పిడిఎస్‌యూ జాతీయ కమిటీ సభ్యునిగా అనుముల సతీష్

**గాంధారి, మార్చి 07 (ప్రజాజ్యోతి)**




గాంధారి మండలంలోని దుర్గం గ్రామానికి చెందిన అనుముల సతీష్ అలియాస్ రవీందర్ పిడిఎస్‌యూ జాతీయ కమిటీ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పిడిఎస్‌యూ ప్రథమ జాతీయ మహాసభలు మార్చి 3, 4 తేదీల్లో విజయవాడలోని సింగ్‌నగర్‌లో గుజ్జల సరోజిని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించగా, ఈ సమావేశంలో సతీష్‌ను జాతీయ కమిటీ సభ్యునిగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. 2010లో ఇంటర్ చదువుతున్న సమయంలో సాధారణ కార్యకర్తగా ఉద్యమ జీవితాన్ని ప్రారంభించిన సతీష్ విద్యార్థి సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయిలను దాటి జాతీయ స్థాయికి ఎదిగారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు సమాన విద్య అందేలా సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని, గురుకుల పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జాతీయ మహాసభల్లో నూతన జాతీయ విద్యా విధానం--2020ను రద్దు చేయాలని, విశ్వవిద్యాలయాల్లో ఖాళీలను భర్తీ చేయాలని, విద్యార్థి సంఘ ఎన్నికలను నిర్వహించాలని తదితర కీలక తీర్మానాలను ఆమోదించినట్లు ఆయన తెలిపారు.

## గాంధారిలో మహిళా దినోత్సవ వేడుకలు

**గాంధారి, మార్చి 07 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల సాధికారత, సమాజ అభివృద్ధిలో వారి పాత్రపై అధికారులు ప్రసంగించారు.తహసీల్దార్ రేణుక చౌహన్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విద్య, ఉపాధి మరియు సామాజిక రంగాల్లో మహిళలు మరింత అభివృద్ధి సాధించాలని ఆమె ఆకాంక్షించారు.ఎంపీడీఓ రాజేశ్వర్ మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నాందేడ్ గురుద్వార్ పరశురాం మహారాజ్

గాంధారి, మార్చి 07 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలం చద్మల్ తాండాకు చెందిన అమర్ సింగ్ నాయక్ తమ్ముడి భార్య ఇటీవల పరమపదించిన నేపథ్యంలో నాందేడ్ గురుద్వార్‌కు చెందిన పరశురాం మహారాజ్ శనివారం గ్రామానికి చేరుకుని మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని పరశురాం మహారాజ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు లబానా సమాజ నాయకులు పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు

**కామారెడ్డి రూరల్ మార్చి 7 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా భిక్కనూర్ లక్ష్మీ, చిట్యాల రాజమణిలకు నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు , వస్త్రాలు అందజేశారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కతో ఫోన్ ద్వారా మాట్లాడించి, లబ్ధిదారులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర సమయంలో కూలిపోయిన ఇళ్లను చూసి చలించిపోయి అధికారంలోకి రాగానే ఇళ్లను నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేయించడం ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.



గ్రామంలో నిర్మాణంలో ఉన్న మరికొన్ని ఇందిరమ్మ ఇళ్లను కూడా త్వరలో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, గ్రామ సర్పంచ్ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్, మున్సిపల్ ఛైర్మన్ ఇప్ప ఉమారాణి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామంలో బొంగు మరమ్మతులు పాల్గొన్న సర్పంచ్

**కామారెడ్డి రూరల్ మార్చి 7 ప్రజా జ్యోతి**

రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో పెద్దమ్మ దేవాలయం సమీపంలో ఉన్న బొంగు పగిలిపోవడంతో మోడల్ స్కూల్ బస్సులు సహా గ్రామ ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో సమస్యను గుర్తించిన గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆరవ వార్డు మెంబర్ జీర్ల సవిత--రాజేశ్వర్ తక్షణమే స్పందించి కొత్త బొంగును ఏర్పాటు చేయించారు.

గ్రామ సర్పంచ్ అటికేల కిషన్ యాదవ్ ఉప, సర్పంచ్, మర్రి మధు గ్రామ పంచాయతీ సెక్రెటరీ వార్డు మెంబర్లు, గ్రామ పాలకవర్గ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ ప్రజల సహకారంతో పాత బొంగును తొలగించి కొత్త బొంగును ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా మోడల్ స్కూల్ బస్సులు సహా గ్రామ ప్రజల రాకపోకలు మళ్లీ సజావుగా కొనసాగుతున్నాయి.ంఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ చిన్న సమస్య అయినా వెంటనే స్పందించి పరిష్కారం చూపిన వార్డు మెంబర్ జీర్ల సవిత--రాజేశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామ పాలకవర్గం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని వారు పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ సెక్రటరీ, యువజన సంఘాల సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇస్రోజీవాడిలో ప్రజాపాలన ప్రణాళిక కార్యక్రమం పాల్గొన్న సర్పంచ్

**కామారెడ్డి రూరల్ మార్చి 7 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రణాళిక కార్యక్రమం భాగంగా కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో శనివారం గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం కూడా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రజాపాలన ప్రణాళిక కార్యక్రమాన్ని మార్చి 6 నుండి జూన్ 12 వరకు మొత్తం 99 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వివిధ జిల్లాలు, మండలాలు, గ్రామాలను సందర్శించి ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశమై ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించనున్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం కూడా ఈ కార్యక్రమంలో భాగంగా ఉంటుందని తెలిపారు.

ఇస్రోజీవాడి గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ కల్పన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, విద్యా సంస్థల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించారు. అలాగే ప్రభుత్వ పాఠశాల సిబ్బంది రామకృష్ణ, రంజిత, మౌనిక, జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని విద్యార్థులు విద్యలో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి సిబ్బంది, టీచర్లు, ఆయాలు కూడా కార్యక్రమంలో పాల్గొని చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, విద్యపై అవగాహన కల్పించారు.

గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

ప్రజాపాలన ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవలను మరింత ప్రజలకు చేరువ చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధులు, అధికారులకు తెలియజేసే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా కలుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, టీచర్లు, ఆయాలు, యువత, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు కూడా పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కోరారు.



## పెండింగ్ లోన్ల వసూళ్లకు రంగంలోకి ఐకెపి సిబ్బంది



**గాంధారి, మార్చి 07 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం రాంపూర్ గడ్డ గ్రామపంచాయతీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న స్త్రీనిధి మరియు బ్యాంకు రుణాల వసూళ్ల కోసం ఐకెపి సిబ్బంది శుక్రవారం ఇంటింటికి వెళ్లి సభ్యులను సంప్రదించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపీఎం ప్రసన్నకుమార్‌తో పాటు సీసీలు గొర్రె రాములు, రాజయ్య, రమేష్, కాశీనాథ్ గౌడ్, వివో ఏలు, గౌస్ ఖాన్, ప్రభావతి, లక్ష్మీదేవి, పుష్ప, స్వప్న, మండల సమాఖ్య కార్యదర్శి అంబ లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులతో మాట్లాడిన వారు పెండింగ్‌లో ఉన్న రుణాలను త్వరితగతిన చెల్లించాలని కోరారు. సభ్యులు స్పందిస్తూ కెనరా బ్యాంక్ మేనేజర్ సెలవులో ఉన్నందున ఆయన వచ్చిన అనంతరం సంఘాల అప్పులను చెల్లిస్తామని తెలిపారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ హేమ్లా నాయక్‌తో కూడా ఐకెపి సిబ్బంది చర్చించారు. సభ్యులు అప్పులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటానని సర్పంచ్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## బీసీ బాయస్ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉపసర్పంచ్ పరమేశ్ పంతులు



**బాన్సువాడ ఆర్‌సి, మార్చ్ 07 (ప్రజా జ్యోతి):**

బీర్కూరు మండల కేంద్రంలో ఉన్న బీసీ బాయ్స్ హాస్టల్‌ను ఉపసర్పంచ్ పరమేశ్ పంతులు, వార్డ్ మెంబర్ ఆనంద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం సరైన భోజనం అందిస్తున్నారా లేదా అన్న విషయాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా హాస్టల్ వంటశాల, భోజనశాల, విద్యార్థుల వసతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు.

ఉపసర్పంచ్ పరమేశ్ పంతులు మాట్లాడుతూ హాస్టల్‌లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేదా అసౌకర్యాలు కలగకుండా చూడాలని హాస్టల్ వాచ్‌మన్‌కు ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం దృష్టిలో పెట్టుకుని అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ ,కొరిమె రఘు, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు

**నాగిరెడ్డిపేట్,మార్చి7(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మార్చి2న ప్రారంభమైన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. రెండవ విడతలో మండలంలోని 14 గ్రామాలకు చెందిన 123 వార్డు సభ్యులకు వార్డు సభ్యుల విధులు,బాధ్యతలు పంచాయితీరాజ్ చట్టంపై శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు.వార్డు సభ్యులు గ్రామపంచాయతీ విధులు,నిధులు,వార్డు సభ్యుల బాధ్యతలపై శిక్షణలో నేర్చుకున్న విషయాలను గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని ఎంపీడీఓ సూచించారు.అనంతరం వార్డు సభ్యులకు శిక్షణ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్ చారీ,శిక్షణ అధికారులు,ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# క్యాసం పల్లి గ్రామంలో గ్రామ సభ

## గ్రామాభివృద్ధి అంశాలపై విస్తృత చర్చ -- పాల్గొన్న సర్పంచ్ అడపా శ్యామ్

**కామారెడ్డి రూరల్ మార్చి 7 ప్రజా జ్యోతి**

ప్రజల సమస్యలకు పరిష్కారం కోసం చర్యలు
కామారెడ్డి రూరల్, మార్చి 7 (ప్రజా జ్యోతి):
కామారెడ్డి మండలంలోని క్యాసం పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సభను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై గ్రామ సభలో విస్తృతంగా చర్చించారు. గ్రామంలో తాగునీటి సరఫరా, అంతర్గత రహదారుల మరమ్మతులు, పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, ఉపాధి హామీ పథకం పనుల అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై గ్రామ ప్రజలు తమ అభిప్రాయాలను గ్రామ సభలో వెల్లడించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అడపా శ్యామ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామ ప్రజలు తెలిపిన సమస్యలను గ్రామ పంచాయతీ తరపున పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి అందేలా గ్రామ పంచాయతీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గ్రామ పంచాయతీ సెక్రటరీ మాట్లాడుతూ గ్రామ సభ ప్రజాస్వామ్యానికి పునాది అని తెలిపారు. గ్రామ ప్రజలు గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ సమస్యలను గ్రామ సభ ద్వారా తెలియజేయడం చాలా ముఖ్యమని చెప్పారు. గ్రామ సభలో వచ్చిన సూచనలు



మరియు సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం పొందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా వివరించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి గ్రామ పంచాయతీ కట్టుబడి ఉందని సర్పంచ్ తెలిపారు.
గ్రామంలో పారిశుధ్యాన్ని కాపాడుకోవడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలు, పాలకవర్గ సభ్యులు అందరూ కలిసి పనిచేయాలని సర్పంచ్ కోరారు.
ఈ గ్రామ సభలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావడంతో గ్రామ సభ విజయవంతంగా కొనసాగింది.

## గాంధారి కేజీబీవీ పాఠశాలలో ప్రత్యేక అధికారి తనిఖీ





**గాంధారి, మార్చి 07 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండల కేంద్రంలోని కేజీబీవీ (ఖ+డీఎ) పాఠశాలను శనివారం మండల ప్రత్యేక అధికారి బి. సురేందర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా బోధన, విద్యార్థుల వసతి సౌకర్యాలు, మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించారు.విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, పాఠశాలలో అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్, ప్రిన్సిపాల్ శిల్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోటల పల్లి లో ప్రజాపాలన ప్రణాళిక కార్యక్రమం పాల్గొన్న అకుల శ్యామ్ కుమార్

**కామారెడ్డి రూరల్ మార్చి 7 ప్రజా జ్యోతి**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రణాళిక కార్యక్రమం భాగంగా కామారెడ్డి మండలం కోటల పల్లి గ్రామంలో శనివారం గ్రామంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం కూడా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రజాపాలన ప్రణాళిక కార్యక్రమాన్ని మార్చి 6 నుండి జూన్ 12 వరకు మొత్తం 99 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వివిధ జిల్లాలు, మండలాలు, గ్రామాలను సందర్శించి ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశమై ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించనున్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం కూడా ఈ కార్యక్రమంలో భాగంగా ఉంటుందని తెలిపారు.కోటల పల్లి గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అకుల శ్యామ్ కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ , గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, విద్యా సంస్థల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించారు.
అలాగే ప్రభుత్వ పాఠశాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని విద్యార్థులు విద్యలో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి సిబ్బంది, టీచర్లు, ఆయాలు కూడా కార్యక్రమంలో పాల్గొని చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, విద్యపై అవగాహన కల్పించారు.గ్రామంలోని ప్రభుత్వ



పాఠశాల స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.ప్రజాపాలన ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవలను మరింత ప్రజలకు చేరువ చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధులు, అధికారులకు తెలియజేసే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, టీచర్లు, ఆయాలు, యువత, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు కూడా పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కోరారు.

## ఆరోగ్య వైద్య శిబిరము



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 7**
బీబీపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఎతీ. సంతోష్ కుమార్ ఆధ్వర్యములో శనివారం నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో మొత్తం 236 మందిని పరీక్షించి , 19 మందికి అవసరమైన రక్త పరీక్షలు చేయించి తగిన మందులు ఇవ్వడం జరిగింది, వివిధ రకాల అనారోగ్యంతో బాధపడుతున్న 86 మందిని కామారెడ్డి జిల్లా కేంద్రం ప్రభుత్వాసుపత్రికి రెఫెర్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టరు రవీందర్ గౌడ్, బీబీపేట్ గ్రామ సర్పంచ్ శ్రీమతి సాయి సాధ్విక, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, పాలక వర్గం సభ్యులు, సెక్రటరీ రమేష్ కుమార్, డి పి ఎం ఓ పద్మజ,ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వెంకస్వామి, సందర్శించారు. ఇట్టి కార్యక్రమములో సి హెచ్ ఓ, డి హెచ్ ఈ , పి హెచ్ యన్, వినోద్ కుమార్, హరిప్రసాద్,హెల్త్ సూపర్ వైజర్లు ,ఆడ,మగ ఆరోగ్యకార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.





## ఈనెల 9న మెగా ఆరోగ్య శిబిరం

బీర్కూర్, ప్రజా జ్యోతి, మార్చ్ 7
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ఈ నెల 9న బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలేఖ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మెగా ఆరోగ్య శిబిరంలో ఐదు రకాల సంబంధించిన శిబిరం ఉదయం 10 గంటలనుండి నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ శిబిరానికి వచ్చేవారు వారి వెంట ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, తీసుకురావాలని కోరారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని ఉమ్మడి బీర్కూర్ మండల ప్రజలు చదివినియోగం చేసుకోవాలని కోరారు.

# ధర్మారావుపేటలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వాంచిన సర్పంచ్ ఉమర్





**కామారెడ్డి రూరల్ మార్చి 7 (ప్రజా జ్యోతి):**
ధర్మారావుపేట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళల సాధికారత, సమాన హక్కులు, మహిళల విద్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక స్వావలంబన వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, యువతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళా మండలి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉమర్ అధ్యక్షత వహించగా, ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు. మండల ఎంపీడీవో సంతోష్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం అభివృద్ధి చెందాలంటే మహిళల అభివృద్ధి చాలా ముఖ్యమని వారు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు మహిళలు విద్య, ఉపాధి, వ్యాపారం, రాజకీయాలు, సామాజిక సేవా రంగాలలో ముందుకు రావాలని సూచించారు. మహిళలు ధైర్యంగా తమ ప్రతిభను చాటుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు సూచించారు.

కార్యక్రమంలో మహిళల హక్కులు, బాలికల విద్య ప్రాముఖ్యత, మహిళల ఆరోగ్య సంరక్షణ, మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనే ధైర్యం, మహిళల ఐక్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు సమాజంలో ఎదుర్కొనే సమస్యలను అధిగమించి ధైర్యంగా ముందుకు సాగాలని పలువురు నాయకులు సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మండల గ్రామ పంచాయతీ సెక్రటరీలు, మహిళా సంఘ సభ్యులు, మహిళా మండలి సభ్యులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, పాఠశాల సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళల ఐక్యత, సహకారం, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వంటి అంశాలను ప్రతిపాదించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలోని మహిళలను ప్రత్యేకంగా సన్మానించి వారికి శాలువాలు కప్పి అభినందించారు.

మహిళలు సమాజ అభివృద్ధికి చేస్తున్న సేవలను గుర్తించి పలువురు మహిళలను ప్రత్యేకంగా సత్కరించారు. గ్రామ సర్పంచ్ ఉమర్ మాట్లాడుతూ మహిళలు ముందుకు వస్తే గ్రామ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని, మహిళల అభివృద్ధికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా మహిళలు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామ స్థాయిలో సమర్థంగా అమలు కావాలని కోరారు. మహిళల విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు పెరగడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. మహిళలు సమాజంలో గౌరవంగా జీవించేందుకు కుటుంబ సభ్యులు మరియు సమాజం మద్దతు ఇవ్వాలని వారు పేర్కొన్నారు.

కార్యక్రమం సందర్భంగా మహిళలు నినాదాలు చేస్తూ మహిళల ఐక్యతను చాటారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని, సమాజంలో సమానత్వం సాధించడానికి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలపడాలని, చిన్నచిన్న వ్యాపారాల ద్వారా తమ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల విద్యార్థులు మహిళల గొప్పతనాన్ని తెలియజేసే ప్రసంగాలు చేశారు. అంగన్వాడి టీచర్లు మహిళల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం మరియు సమాజం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.

కార్యక్రమం చివరలో మహిళలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం ఎంతో విజయవంతంగా సాగింది. ధర్మారావుపేట గ్రామంలో మహిళా దినోత్సవం ప్రత్యేక ఉత్సాహంతో జరగడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది.

ఇటువంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి సమాజ అభివృద్ధికి దోహదపడతాయని గ్రామ పెద్దలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, సమాజంలో సమాన హక్కులు పొందాలని అందరూ ఆకాంక్షించారు.

# పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 7**
బీబీపేట మండలం లోని యాడారం గ్రామంలో శనివారం రోజున తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ గొబ్బూరి సుధారాణి మరియు పాలకవర్గ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రతి ఇంటికి ఒక మొక్క నాటి పచ్చదనం అభివృద్ధికై తోడ్పడడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. మరియు ప్రతి వార్డులలో మురుగు కాలువలు చెత్తాచెదారం లేకుండా చూసుకుంటామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొబ్బరి సుధారాణి బాపురెడ్డి, వివిధ వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# తలమడ్లలో పారిశుద్ధ కార్యక్రమం



**రాజంపేట, మార్చి 07 (ప్రజా జ్యోతి)**
ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామంలో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కర్నాల లక్ష్మి జగదీశ్వర్ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంతం, పాఠశాల ఆవరణలో పారిశుద్ధ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వయంగా చీపురు పట్టి పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఉప సర్పంచ్ వెంకట్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి చెత్తను తొలగించి ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు బాలయ్య, వేణు, సురేష్ షేట్కార్, నర్సింలు, సురేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొమ్మటి బిక్షపతి, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలి

**-ఎంపీడీఓ కు వినతి పత్రం అందజేసిన వార్డు సభ్యులు**

**నాగిరెడ్డిపేట్,మార్చి7(ప్రజాజ్యోతి):**
గ్రామా పంచాయితీల అభివృద్ధిలో కీలక పాత్ర వహించే వార్డు సభ్యులకు ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలని నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు శనివారం ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ప్రస్తుత సమాజంలో ప్రత్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి వరకు గౌరవ వేతనం ఉందని,పంచాయితీ రాజ్ చట్టం 2018 ప్రకారం వార్డు సభ్యులకు కూడా సమాజ గుర్తింపు కొరకు ప్రతి వార్డు సభ్యుడికి గౌరవ వేతనం కల్పించి ఆదుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.




# అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన సీడీపీవో పద్మ



**కామారెడ్డి రూరల్ మార్చి 7 ప్రజా జ్యోతి**
పోషకాహారం మెనూ ప్రకారం తప్పనిసరిగా అందించాలని సూచన
కామారెడ్డి మండలం క్యాసంపల్లి ఉగ్రవాయి గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను శనివారం సీడీపీవో పద్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, నిర్వహణ విధానం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పాలు, బాలామృతం, గుడ్లు వంటి పోషకాహార పంపిణీ విధానాన్ని పరిశీలించి సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్, ఆహార పంపిణీ రికార్డులను పరిశీలించి వాటిని సక్రమంగా నిర్వహించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు.ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పిల్లలకు పోషకాహారం అందించడం తప్పనిసరిగా పాటించాలని సీడీపీవో పద్మ తెలిపారు. పిల్లల ఆరోగ్యం, పోషణ కోసం ప్రభుత్వం అందిస్తున్న ఆహార పదార్థాలను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పంపిణీ చేయాలని ఆమె స్పష్టం చేశారు.అలాగే అంగన్వాడి కేంద్రంలో పరిశుభ్రతను కాపాడుతూ పిల్లలకు శుభ్రమైన వాతావరణంలో సేవలు అందించాలని సూచించారు. కేంద్రానికి వచ్చే చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, హాజరు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని టీచర్లు, ఆయాలకు ఆమె సలహాలు సూచనలు ఇచ్చారు.

ఈ తనిఖీ సందర్భంగా కేంద్రంలో ఉన్న పాలు మరియు ఇతర ఆహార పదార్థాల స్టాక్‌ను పరిశీలించి స్టాక్ రిజిస్టర్‌ను కూడా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని మరోసారి సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్ దుకాణాన్నితనిఖీ చేసిన ఎల్లారెడ్డి ఏడీఏ

### -స్టాక్ సీజ్ చేసి,మాల్తుమ్మెద సోసిటీకి తరలింపు

**నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),మార్చి7(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్ ఎరువుల దుకాణ యజమాని రైతులకు అధిక ధరలకు యూరియా విక్రయించడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శనివారం ఎల్లారెడ్డి ఏడిఏ సుధామాధురి దుకాణాన్ని సందర్శిచి తనిఖీ చేశారు.దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.ఈ సందర్బంగా శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్ దుకాణా ఫర్టీలైజర్ దుకాణం యజమాని రైతులకు అవసరమైన యూరియా బస్తాలను ప్రభుత్వం నిర్ణయించిన దరకంటే అదనంగా రూ.30 విక్రయించిన విషయం విదితమే.దింతో జిల్లా వ్యవసాయ అధికారులు ఆదేశాల మేరకు దుకాణాన్ని తనిఖీ చేసి,దుకాణంలోని అమ్మకం కోసం నిల్వ ఉంచిన ఎంఓపి,ఆర్గానిక్ పోటాస్,ఫర్టిలైజర్ స్టాకును సీజ్ చేసి మాల్తుమ్మెద సొసైటీలో భద్రపరిచామని తెలిపారు.ఈ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపించినట్లు ఆమె తెలిపారు.అలాగే ఈ దుకాణంలో యూరియాతో పాటు ఇతర వస్తువులు కొనుగోలు చేసిన రైతులకు రషీద్ లు ఇవ్వడం లేదని గుర్తించినట్లు తెలిపారు.ఈ మేరకు లక్ష్మీనరసింహ ట్రేడర్స్ యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్టు ఆమె తెలిపారు.ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్,ఏవో ప్రశాంత్ ఉన్నారు.




# గాంధారి వాగు బ్రిడ్జి వద్ద ప్రమాదం

### గాయపడిన ఉపాధ్యాయుడు ఆసుపత్రికి తరలింపు

గాంధారి, మార్చి 07 (ప్రజాజ్యోతి)

గాంధారి మండల కేంద్రంలోని గాంధారి వాగు బ్రిడ్జి సమీపంలో ఒక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మోర్తాడ్ గ్రామానికి చెందిన నరేష్ (55) అనే ఉపాధ్యాయుడు గాయపడినట్లు తెలిసింది. నరేష్ తండ్రి పేరు లక్ష్మణ్ అని సమాచారం.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన నరేష్‌కు అక్కడికక్కడే ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆయనను కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స కోసం చేర్పించారు.ప్రమాద సమయంలో నరేష్ వద్ద వాలెట్ లేకపోయినప్పటికీ ఆయన వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌ను గాంధారి పోలీస్ స్టేషన్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆయన షర్ట్ జేబులో ఉన్న రూ. 2,980 నగదును కామారెడ్డి ఆసుపత్రిలో ఉన్న పోలీస్ సిబ్బంది గంగప్రసాద్‌కు అప్పగించినట్లు తెలిపారు.ఈ ఘటనలో 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ కమలాకర్, పైలట్ నరేష్ తక్షణమే స్పందించి గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించడంలో కీలక పాత్ర పోషించారు.



# 4వ వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్న వార్డు మెంబర్ మద్నూర్ శంకర్



**బాన్సువాడ ఆర్‌సి, మార్చి 07 (ప్రజా జ్యోతి):**
బీర్కూరు మండల కేంద్రంలోని 4వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ప్రజల విశ్వాసంతో వార్డు మెంబర్‌గా ఎన్నికైన మద్నూర్ శంకర్ తనదైన శైలిలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ కాలనీవాసుల ప్రశంసలు అందుకుంటున్నారు.వార్డులోని డ్రైనేజ్ సమస్యలు, విద్యుత్ సమస్యలు, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను తెలుసుకునేందుకు తరచూ వార్డులో పర్యటిస్తూ అవసరమైన పనులు చేయిస్తున్నారు.కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో ఎన్నికైన కొంతమంది నాయకులు వార్డులో పెద్దగా అభివృద్ధి పనులు చేయలేదని, కానీ మద్నూర్ శంకర్ మాత్రం ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేస్తూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నారని అభినందించారు.
ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ 4వ వార్డును మరింత అభివృద్ధి చేయాలని తాను కృషి చేస్తానని వార్డు మెంబర్ మద్నూర్ శంకర్ తెలిపారు.

# మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన పోచారం భాస్కర్ రెడ్డి



**బాన్సువాడ ఆర్‌సి, మార్చి 07 (ప్రజా జ్యోతి):**
బీర్కూరు మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ గాండ్ల రఘు కుమారుడు మరణించిన విషయం తెలుసుకున్న మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు, వారి దుఃఖంలో తాను కూడా భాగస్వామినని తెలిపారు. మరణించిన యువకుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ ప్రకాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మియాపురం శశికాంత్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, ఉప సర్పంచ్ పరమేష్ పంతులు, వార్డ్ మెంబర్లు ఆనంద్, మహేష్, మద్నూర్ శంకర్, కోరిమే రఘు, లయక్, ఆరీఫ్, సాహెబ్ రావు పటేల్, పండరి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై లైంగిక దాడి పోక్సో కేసు నమోదు.

**నాగిరెడ్డిపేట్,మార్చి7(ప్రజాజ్యోతి):**

ఓ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డిపేట్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడినట్లు ఫోన్ ద్వారా సమాచారం అందగానే విక్టిమ్ సెంట్రిక్ అప్రోచ్ లో భాగంగాసంఘటన స్థలానికి చేరుకొని విచారించమని,ఈ మేరకు బాధితురాలు తల్లి నుండి లిఖితపూర్వకంగా పిర్యాదు స్వీకరించి తల్లి పిర్యాదు మేరకు అక్కడే ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించి ,లైంగిక వేధింపులు గురిచేస్తే పరువు పోతుందనే భయంతో మౌనంగా ఉండకుండ వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు.

# ఐదుగురు చిన్నారుల అదృశ్యం

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి మార్చ్7**



కామారెడ్డి పట్టణంలోని ఐదుగురు చిన్నారుల మిస్సింగ్ జరిగింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పిఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పడి చిన్నారుల ఆచూకీ కోసం సిసి కెమెరాల సీసీ ఫుటేజీ పరిశీలిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్.బి నగర్లో అక్క చెల్లెలు సుమారు 10 గంటల 30 నిమిషాల ప్రాంతంలో తన తండ్రితో తినుబండాల కోసం షాప్ కి వెళ్ళారు, షాపు నుండి అక్క చెల్లెలు ఇంటికి వెళ్తాం అనిత తండ్రికి చెప్పడంతో తండ్రి ఆటో తీసుకొని వెళ్ళిపోయారు. సుమారు రెండు గంటల తర్వాత తల్లితండ్రికి ఫోన్ చేయడంతో షాప్ దగ్గరికి వచ్చేసరికి పిల్లలు లేకపోవడంతో దుఃఖంతో పోలీస్ స్టేషన్ ఆశ్రయించారు. ఎవరికైనా ఆచూకీ దొరికితే పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని ఏఎస్పి చైతన్య రెడ్డి తెలిపారు.

# విజ్ఞాన విహార యాత్రకు శ్రీకారం

### క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి

నిజామాబాద్ రూరల్: మార్చి, 7 (ప్రజా జ్యోతి)
విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. శనివారం సిరికొండ మండలం న్యావనంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల బాసర విజ్ఞాన విహార యాత్రను ఆయన ప్రారంభించారు.పార్టీ నాయకుడు ఉమ్మాజి నరేష్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన బస్సును ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన ఆయన ప్రణాళికబద్ధంగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన, స్వేచ్ఛాయుత వాతావరణంలో పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. బాసరలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆశీస్సులు విద్యార్థులపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేకాట ఆడుతున్న ఆరుగురిపై కేసు నమోదు

**నాగిరెడ్డిపేట్,మార్చి7(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని అచ్చాయిపల్లి గ్రామా శివారులో గుట్టు చప్పుడు కాకుండ పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అచ్చాయి పల్లి గ్రామా శివారులో శుక్రవారం రాత్రి ఆరుగురు పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు,ఎస్సై భార్గవ్ గౌడ్,సిబ్బందితో కలిసి దాడి చేయగా వారి వద్ద రూ.15వేల 280ల నగదుతో పాటు 6మొబైల్ ఫోన్లు,6ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని ఆరుగురిపై కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.



# అటవీ భూమిపై వివాదం... ఎంక్వైరీలో ప్రభుత్వ భూమి అని తేలింది

**నిమ్మ తోట పై హక్కుల వివాదం అధికారుల విచారణలో నిజాలు వెలుగు**
**సిరికొండ అటవీ భూమి వ్యక్తిగతం కాదని స్పష్టం**
**తప్పుడు ప్రచారంపై కండన**
**అటవీ భూమి తనదేనన్న వ్యక్తి వాదన ఖండన...**
**ప్రభుత్వ భూమి అని చేర్చిన అధికారులు**





నిజామాబాద్ రూరల్: మార్చి, 7 (ప్రజా జ్యోతి)
అడవి మధ్యలో నిమ్మ తోట ఆశ్చర్యంలో ప్రజలు అనే వార్త శనివారం ప్రజా జ్యోతిలో ప్రచురమైన వార్తకు స్పందించిన అధికారులు నిజామాబాద్ జిల్లా రూరల్ పరిధిలోని సిరికొండ అటవీ రేంజ్‌లో ఉన్న చీమన్‌పల్లి వెళ్లే దారి పక్కన అంగడి బజార్ అడవి భూమిపై వ్యక్తిగత హక్కులు ఉన్నాయని వచ్చిన వార్తలపై శనివారం అధికారులు విచారణ నిర్వహించారు. పంది మడుగు గ్రామానికి చెందిన జరుపుల ప్రతాప్ అనే వ్యక్తి ఉపాధి హామీ పథకం ద్వారా నిమ్మ చెట్లను నాటించగా, వాటికి నీళ్లు పోయడానికి ఈజీఎస్ తరపున వాచర్‌గా ప్రతాప్ ను నియమించారు.
అయితే ప్రతాప్ ఈ భూమి తనదేనని ఆర్ ఎఫ్ ఆర్ వో లో పట్ట ఉంది అని చెప్పడంతో కొన్ని పత్రికలు, ఛానళ్లలో వార్తలు ప్రచురితమయ్యాయి. ఈ నేపథ్యంలో శనివారం సిరికొండ తహసీల్దార్ ఆర్. రవీందర్ రావు, ఎంపీడీవో కే.ఆర్. మనోహర్ రెడ్డి, ఎఫ్ఆర్ఓ కే. నర్సింగ్ రావు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. విచారణలో ఆ భూమి ప్రభుత్వానికి చెందిన అటవీ భూమి అని అధికారులు స్పష్టం చేశారు. వాచర్‌గా నియమించిన పందిమడుగు గ్రామానికి చెందిన ప్రతాప్ అనే వ్యక్తిని తొలగించి, సిరికొండ గ్రామానికి చెందిన వ్యక్తిని వాచర్‌గా నియమించాలని సూచించారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో నిమ్మ చెట్లతో పాటు అల్లనేరేడు, సీతాఫల్, బండ్ల వంటి మొక్కలను పెంచాలని ఎఫ్ఆర్ఓ కే. నర్సింగ్ రావు సూచించారు.
ఈ అంశంపై వచ్చిన తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ, ఇకపై ఇటువంటి వార్తలను ప్రచురించకుండా ఆపివేయాలని అధికారులు తెలిపారు.

# మార్చి 14 నుంచి పదవ తరగతి పరీక్షలు

**మండలంలో 4 పరీక్ష కేంద్రాలు... 696 మంది విద్యార్థులు హాజరు కానున్నారు**
**మండల విద్యాధికారి రాములు**

**నిజామాబాద్ రూరల్: మార్చి, 7 (ప్రజా జ్యోతి)**
పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్నట్లు సిరికొండ మండల విద్యాధికారి రాములు తెలిపారు. శుక్రవారం ప్రజా జ్యోతి దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ.. ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రభుత్వం ఈసారి ప్రతి పరీక్ష మధ్య విరామం (గ్యాప్) ఇవ్వడం వల్ల విద్యార్థులకు చదువుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.
విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. సిరికొండ మండలంలో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిరికొండ పరీక్ష కేంద్రంలో 156 మంది, మోడల్ స్కూల్ కేంద్రంలో 280 మంది, వాల్గోట్ కాలన్ కేంద్రంలో 111 మంది, కొండాపూర్ కేంద్రంలో 149 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని చెప్పారు. మొత్తం 696 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యుత్, తాగునీరు, బాత్రూమ్, టాయిలెట్ వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని మండల విద్యాధికారి తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ బందోబస్తు మధ్య సెక్షన్ 144 అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.



పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఎవరూ ఉండరాదని, పరీక్ష కేంద్రంలోకి నియమిత సిబ్బంది తప్ప ఇతరులకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. అలాగే పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్లుగా సిరికొండ కేంద్రానికి సతీష్ గౌడ్, వాల్గోట్ కాలన్ కేంద్రానికి శ్రీనివాస్, మోడల్ స్కూల్ కేంద్రానికి లాల్ సింగ్, కొండాపూర్ కేంద్రానికి తిరుపతి బాధ్యతలు నిర్వర్తిస్తారని మండల విద్యాధికారి రాములు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు

ఆర్మూర్,మార్చ్ 7 ప్రజాజ్యోతి
ఆర్మూర్,మండలం గోవింద్ పేట్ గ్రమంలోమాజీ ఎమ్మెల్యే జిల్లాఅధ్యక్షులు జీవన్ రెడ్డి పుట్టినరోజునుఘనంగా నిర్వహించారు. గ్రమా నాయకులు చేరి కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ గ్రామా శాఖ అధ్యక్షులుకాశి రెడ్డి నర్సారెడ్డి .మాజీ సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్,సీనియర్ నాయకులు అప్పల సురేష్. మాజీ వైస్ ఎంపీపీ అల్లూరి గంగాధర్. మాజీ ఎంపీటీసీ నిరడి ప్రభుదాస్.సీనియర్ నాయకులు గంగాధర్ గౌడ్ పాపయ్య గారి రమేష్ తలారిశేఖర్ గౌడ్ . బొల్లి సంతోష్. తలారి కాంతయ్య.నాయకిని ఎం కన్న,బంటు రవి. బంటు రాజేందర్. కాశీ రెడ్డి శ్రవణ్. కొప్పల మహిపాల్. మిట్టపల్లి రవి. గొల్ల భాస్కర్ పాల్గొన్నారు



## మాజీ ఎమ్మెల్యే కు పుట్టినరోజు శుభాకాంక్షలు



**ఆర్మూర్ మార్చ్ 7 ప్రజాజ్యోతి**
ఆర్మూర్ మున్సిపల్ మామిడిపల్లి లో మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి 49వ పుట్టినరోజు సందర్భంగా మామిడి పల్లి లో అభిమానులు బిఆర్ఎస్ కార్య కర్తలు కేక్ ను కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ ప్రుత్వి,9 వార్డ్ ఇంచార్జ్ ఎనోక్ పాల్, గ్రామ యువజన నాయకులు ఎంఎన్ఆర్, అల్జాపూర్ మహేందర్, మెట్ల శ్రవణ్, నాయకులు గ్రామ యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హాస కొత్తూరు లో డాక్టర్ జన్మదిన వేడుకలు

**-పంచాయతి సిబ్బంది కి బట్టల పంపిణి.**



**కమ్మర్ పల్లి మార్చ్ 7,ప్రజా జ్యోతి.**
క మ్మర్ పల్లి మండలం హస కొత్తూరు గ్రామంలో శ్రీమతి తెడ్డు వసుందర రమేష్ గార్ల కూతురు డాక్టర్ తెడ్డు కస్తూరి జన్మదినం వేడుకలు గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్ ,పాలక వర్గం, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కూతురు జన్మదినం మీ మధ్య జరపడం మాకు చాలా సంతోషంగా ఉందని తెలిపినారు. పారిశుద్ధ్య కార్మికుల అందరికీ బట్టలు పెట్టినారు. అలాగే మీరు చేసే పనిలో పూర్తి నిబద్ధతతో చేసి మన గ్రామానికి ,సర్పంచ్ కు మంచి పేరు తేవాలని.... మీకు భవిష్యత్ లో ఎలాంటి అవసరాలకైన మా కుటుంబం ముందు వుంటదని వారికి తెలుపడం జరిగినది. ఇట్టి కార్య క్రమం లో గ్రామ సర్పంచ్ శ్రీ నలిమెలారేవతిగంగారెడ్డి ,పంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్ పాలక వర్గం సభ్యులు రాధారపు గంగాధర్,కనక నర్సయ్య, జంగం మహేష్ లు పాల్గొన్నారు

## రేపు చౌట్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం.

**కమ్మర్ పల్లి మార్చ్ 7,ప్రజా జ్యోతి**
కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రేపు ఆరోగ్య శిబిరం నిర్వహింతునట్లు వైద్య అధికారి తెలిపారు. స్పెషలిస్ట్ డాక్టర్లు రావడం జరుగుతుందని ఈ శిబిరంలో డెంటిస్ట్, కంటి డాక్టరు, చిన్నపిల్లలడాక్టర్, ఆర్థోపెడిషన్, గైనకాలజిస్ట్ మొదలగు వారు వచ్చి సేవలందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలోబిపి, షుగర్ వున్నవాళ్లు కూడా వచ్చి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. శిబిరము ఉదయం 9 గంటల నుండి ప్రారంభం కావడం జరుగుతుందని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బర్తడే సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ



**ఆర్మూర్ మార్చ్ 7 ప్రజాజ్యోతి**
ఆర్మూర్ మున్సిపల్ లోని ప్రభుత్వ హాస్పిటల్ లో మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి 49వ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. అనంతరం అభిమానులు బిఆర్ఎస్ కార్య కర్తలు కేక్ ను కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పోలా సుధాకర్, పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్,కౌన్సిలర్ ప్రుత్వి,9 వార్డ్ ఇంచార్జ్ ఎనోక్ పాల్, గ్రామ యువజన నాయకులు ఎంఎన్ఆర్, అల్జాపూర్ మహేందర్, మెట్ల శ్రవణ్, నాయకులు గ్రామ యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన విలేకరి కీ అయ్యప్ప అండ

ఆర్మూర్, మార్చ్ 7 ప్రజాజ్యోతి
ఆర్మూర్ పట్టణానికి చెందిన రిపోర్టర్ భూషణ్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ పరిస్థితిని చూసి వారికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. రానున్న రోజుల్లో ఫౌండేషన్ తరుపున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 6వ తర్ప పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఆత్మ చరణ్, జనరల్ సెక్రటరీ, కాలనీ వాసులు, ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ చేపూర్ గణేష్, లింబాద్రి గౌడ్, కౌన్సిలర్ నర్మే నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి సహకరించాల్సింది పోయి అనవసర విమర్శలు చేస్తున్నారు

**బిజెపి- బీఆర్ఎస్ రెండు తోడుదొంగలే**

**ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో పరిశుభ్రత కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి**



**నిజామాబాద్ రూరల్: మార్చి 7 (ప్రజా జ్యోతి)**
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుంటే ప్రతిపక్షాలు అనవసర విమర్శలకు దిగడం అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమాన్ని ఖానాపూర్ డివిజన్ నంబర్--1 కాలూరులో శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి పారిశుద్ధ్య పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కొద్దిసేపు చీపురు పట్టి రోడ్డు ఊడ్చి పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను ఆయన కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలో పటిష్టంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. దేశం కోసం త్యాగం చేసిన ఇందిరాగాంధీ కుటుంబంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఖండించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక సోషల్ మీడియాలో కాంగ్రెస్ అగ్రనేతలపై విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ నాయకులు ఇక్కడి ఓట్లతో గెలిచి గుజరాత్ అభివృద్ధికి నిధులు తీసుకుపోతుంటే, ఇక్కడి టీఆర్ఎస్ నాయకులు వారికి వత్తాసు పలుకుతూ ఇద్దరు తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సహకరించాల్సింది పోయి అనవసర ప్రచారాలకు దిగడం విచిత్రంగా ఉందన్నారు.
ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో రాబోయే రోజుల్లో గ్రామాలు మరింత అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, నాయకులు భాగారెడ్డి, డివిజన్ కార్పొరేటర్ అగ్గు భోజన్న, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే

**సమస్యలు అడిగి తెలుసుకుని అభివృద్ధి పనులపై ఆరా**



నిజామాబాద్ రూరల్: మార్చి, 7 (ప్రజా జ్యోతి):
నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శనివారం తన స్వగ్రామమైన రూరల్ మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక సర్పంచ్ చెన్నూరు నవనీత--వెంకట్ రెడ్డిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీసి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులను మెచ్చుకున్న గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

**నూతన వధూవరులకు ఆశీర్వాదం**

అంతకుముందు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గనిశెట్టి రాజు కుమారుడి వివాహం ఇటీవల జరగగా, వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి దాంపత్య జీవితం సాఫీగా సాగాలని ఆకాంక్షించారు.

**మరణించిన బంధువు కుటుంబానికి పరామర్శ**

ఇక గ్రామానికి చెందిన ఎమ్మెల్యే బంధువు రేకులపల్లి రాజుబాయి వయోభారంతో ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. రాజుబాయి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, నాయకులు భాగారెడ్డి, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి మూలం

## మహిళా దినోత్సవం పురస్కరించుకుని సత్యశోధక్ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం

నిజామాబాద్ రూరల్: మార్చి, 7 (ప్రజా జ్యోతి)
సమాజ అభివృద్ధి, పురోగతికి మహిళల సాధికారత ఎంతో అవసరమని సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల కరస్పాండెంట్ ఆర్ నర్సయ్య తెలిపారు. నేడు జరిగే ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే (మార్చి 8) సందర్భంగా శనివారం సత్యశోధక్ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా విద్యార్థులు హ్యాపీ ఉమెన్స్ డే అనే ఆంగ్ల అక్షరాల ఆకృతిలో కూర్చొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ కుటుంబం నుంచి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. బాధ్యతలను కర్తవ్యంగా స్వీకరించి కుటుంబ విలువలను పరిరక్షిస్తూ సమాజ పురోగతికి మహిళలు చేస్తున్న సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ఆధునిక సమాజంలో మహిళల విద్య, సాధికారత, హక్కులకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో అవసరమని తెలిపారు. మహిళల పట్ల గౌరవ భావాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. మహిళల ప్రతిభను ప్రోత్సహించి సమాన అవకాశాలు కల్పించినప్పుడు సమాజం మరింత అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళలు మహారాణులుగా ఎదగాలి ..**




**ధర్పల్లి : మార్చి/ 08(ప్రజాజ్యోతి)**
ధర్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో శనివారం నాడు మహిళా సాధికారత విభాగం తరపున మహిళాల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన అధ్యాపక సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి
ఇందులో విద్యార్థిని విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ సందర్భంగా రుచికరమైన రకరకాల వంటలు చేశారు తర్వాత మెహేంది పోటీలు నిర్వహించారు ఇందులో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని అన్నారు ఆకాశంలో సగమై అన్ని రంగాల్లో మహిళలు తీసిపోలేదని నిరూపించడం అంటే పోటీపడి గెలవాలన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ ఏ శారద,సరిత, నిహారికలు- అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మధ్యాహ్న భోజన కార్మికునికి ఆసరా



**ఆర్మూర్, మార్చ్ 7 ప్రజాజ్యోతి**
ఆర్మూర్ మండలం కొమన్ పల్లి గ్రామానికి చెందిన గంగాధర్, అంకాపూర్ లో రోడ్డు ప్రమాదం జరుగగా అతను అక్కడికక్కడే మరింనిచ్చాడు అతనికి భార్య తో పాటు నలుగురు ఆడపిల్లలు ఉన్నారు. పేద కుటుంబం పోసించే స్తోమత లేకపోవడం తో ఇతను ఆదివాసీ నాయకపోడు వర్గానికి చెందిన వ్యక్తి కావడం తో ఇట్టి విషయాన్ని వారికీ సబందించినా వాట్సాప్ గ్రూప్ లో పెట్టగా స్పందించి ఫోన్ పే గూగుల్ పే ద్వారా 25000 వెలవరకు డబ్బులు రావడం తో వాటిని ఆదివాసీ నాయకపోడ్ జిల్లా అధ్యక్షులు రాంచందర్, చేతుల మిదిగా కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో ఆదివాసీ నాయకపోడు జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తల పెళ్లిలకు హాజరైన జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కులాచారి

**ధర్పల్లి :ఫిబ్రవరి/ 08 (ప్రజా జ్యోతి)**
ఈరోజు శనివారం ధర్పల్లి మండలం లొ చల్లగరిగా, దమ్మన్నపేట, బిజెపి కార్యకర్తల పెళ్లిళ్లకు హాజరైన ఇందూరు జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కుల చారి, దుబ్బాక కొట్టాల నరేష్ గౌడ్, బోల్లిపల్లి రాజేందర్ గౌడ్, సిరికొండ బిజెపి మండల మాజీ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు దోర్నాల శేఖర్, మండల నాయకులు పాల్గొన్నారు

